545) నారాయణి

**************************************************************************************************************

**శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు ( ద్వితీయ భాగము - 1000 కీర్తనలు )**
***Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)***

**************************************************************************************************************

ప|| ఏణి నయనల చూపులెంతసొబగై యుండు | ప్రాణ సంకటములగు పనులు నిట్లుండు ||

చ|| ఎడలేని సంతాప మేరీతి దానుండు | అడియాస కోరికెలు నటువలెనె యుండు |
కడలేని దుఃఖ సంగతి యెట్లు దానుండు | అడరు సంసారంబు నట్లనేవుండు ||

చ|| చింతాపరంపరల చిత్తమది యెట్లుండు | వంత దొలగని మోహవశము నట్లుండు |
మంతనపు బనులపై మనసు మరి యెట్లుండు | కంతుశర మార్గముల గతియెట్లుండు ||

చ|| దేవుడొక్కడె యనెడి తెలివి దన కెట్లుండు | శ్రీవేంకటేశుడు కృపచేతలట్లుండు |
భావగోచరమైన పరిణతది యెట్లుండు | కైవల్య సంగతులు నట్లుండు ||